ప్రజల సమస్యలు పరిష్కరించాలి

సమస్యలు పరిష్కరించడానికి ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని ఎంఐఎం శాసనసభా పక్ష నాయకుడు, చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ అన్నారు. బుధవారం నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్‌హుస్సేన్, అక్బరుద్దీన్ ఒవైసీ ఎంఐఎం కార్యాలయంలో ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. అక్బరుద్దీన్ ఒవైసీ ప్రజలకు అందుబాటులో సమస్యలు తెలుసుకుని వాటిని పరిస్కరించడానికి పనిచేయాలని సూచించారు. **- మెహిదీపట్నం, డిసెంబర్ 20**

డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచండి

డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచడానికి అధికారులు చర్యలు చేపట్టాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ అన్నారు. బుధవారం టోలిచౌకి, నానల్‌నగర్ డివిజన్లలో జలమండలి, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ప్రధాన రోడ్లపై డ్రైనేజీ పొంగి పొర్లుతుండటాన్ని అధికారులు అరికట్టాలని సూచించారు. కార్యక్రమంలో నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ.నసీరుద్దీన్, జలమండలి డీజీఎం జవహర్‌అలీ పాల్గొన్నారు.

- మెహిదీపట్నం, డిసెంబర్ 20

అనాథ పిల్లలకు అండగా..

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కింగ్‌కోఠి జిల్లా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్

సుల్తాన్‌బజార్, డిసెంబర్ 20 : యంగ్ ఉమెన్స్ క్రిస్టియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం అబిడ్స్ బొగ్గులకుంటలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. హైదరాబాద్ జిల్లా కింగ్ కోఠి ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి అనాథ పిల్లలకు బహుమతులు అందజేశారు. శాంటాక్లాజ్‌తో పిల్లల సంభాషణ, సెలబ్రేషన్‌కు ఆనందం జోడించింది. సమాజంలో వివక్షకు గురవుతున్న మహిళల పక్షాన అసోసియేషన్ నిలబడుతుందని సంస్థ ప్రధాన కార్యదర్శి రాణి శేషాద్రి తెలిపారు. అసోసియేషన్ ద్వారా కరోనా సమయంలో అనేక మందికి తోడ్పాటు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో యంగ్ ఉమెన్స్ క్రిస్టియన్ అసోసియేషన్ అధ్యక్షురాలు పద్మ అలెక్స్, బోర్డు సభ్యులు లేయా ప్రేమలీల, శిమ్మిరవి, దయామరుత, బీజేపీ నాయకుడు ఓంప్రకాశ్ బీష్వా పాల్గొన్నారు.

మాసాబ్‌ట్యాంక్‌లోని సైఫాబాద్ సైన్స్ కళాశాలలో బుధవారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జే లక్ష్మణ్‌నాయక్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కేక్ కట్ చేసి సంబురాలు ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నవనీత, అసిస్టెంట్ రిజిస్ట్రార్ బాలకృష్ణ, ఎన్‌సీసీ ఆఫీసర్ డాక్టర్ పల్లాటి నరేశ్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. **- సుల్తాన్‌బజార్, డిసెంబర్ 20**

రవీందర్‌నాయక్‌కు అభినందనల వెల్లువ

సుల్తాన్‌బజార్, డిసెంబర్ 20 : రాష్ట్ర ప్రజా ఆరోగ్య వైద్య సంచాలకులుగా నియమితులైన డాక్టర్ రవీందర్‌నాయక్‌ను టీఎన్జీవో డీఎంహెచ్ఎస్ యూనిట్ అధ్యక్షుడు మామిడి ప్రభాకర్, కార్యదర్శి హరి, కోశాధికారి క్రాంతి, ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్, చంద్రశేఖర్, ఎన్. చక్రధర్, సుమ, భరణి, సభ్యులు సాయి ఆశీశ్, నాల్గవ తరగతి యూనియన్ అధ్యక్షులు వి. ప్రభాకర్, కార్యదర్శి ఉద్దవ్, సంయుక్త కార్యదర్శి రూపాదేవి శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ప్రజా ఆరోగ్య వైద్య సంచాలకులుగా నియమితులైన డాక్టర్ రవీందర్‌నాయక్‌ను బుధవార ం టీజీవో ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మంచాల రవీందర్ మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. డి.రవీందర్ నాయక్‌ను డీహెచ్‌గా నియమించిన రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

- సుల్తాన్‌బజార్, డిసెంబర్ 20

ప్రజలకు అందుబాటులో ఉంటూ..

ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి పాటు పడుతున్నట్లు జాంబాగ్ కార్పొరేటర్ రాకేశ్ జైస్వాల్ పేర్కొన్నారు. హిందీనగర్ ప్రాంతంలో సీవరేజీ సమస్య ఉండడంతో మ్యాన్‌హోల్ నిర్మాణ పనులు చేపట్టారు. ఆయా పనులను బుధవారం కార్పొరేటర్ రాకేశ్ జైస్వాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని బస్తీల్లో ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కారమయ్యేలా అధికారులకు సూచనలు ఇస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఏ విధమైన సమస్యలున్నా తనకు ఫిర్యాదు చేస్తే తక్షణమే పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటానని అన్నారు.

- అబిడ్స్, డిసెంబర్ 20

పురుషోత్తమాచార్యకు సన్మానం

తెలంగాణ సారస్వత పరిషత్తు నిర్వహిస్తున్న కవి, పండితులు, పరిశోధకుల ప్రసంగ పరంపరలో భాగంగా బుధవారం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ పురుషోత్తమాచార్య పాల్గొని ' నేను నా రచనలు ' అంశంపై మాట్లాడారు. పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య, ప్రాచ్యకళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ సిల్మానాయక్ ఆయనను సన్మానించారు. **- తెలుగు యూనివర్సిటీ, డిసెంబర్ 20**

రోడ్డు నిర్మాణం పనులు

నాంపల్లి నియోజకవర్గం మల్లేపల్లి డివిజన్ లోని ఫీల్‌ఖాన ప్రాంతంలో రూ.11.10 లక్షల నిధులతో ఆర్ఎంసీ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టారు. ప్రజలకు అంతర్గత రోడ్లను నిర్మించి ఇవ్వడానికి జీహెచ్ఎంసీ అధికారులు కృషి చేస్తున్నారు. సర్కిల్ –12 ఇంజనీరింగ్ విభాగం అధికారుల పర్యవేక్షణలో మల్లేపల్లిలో రోడ్డు పనులు కొనసాగుతున్నాయి.

- మెహిదీపట్నం, డిసెంబర్ 20

అన్నం పరబ్రహ్మ స్వరూపం..

ప్రముఖ సామాజిక, సాంస్కృతిక కళాసేవా సంస్థ ఆర్.కె. కళా ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ రంజిత్‌కుమార్ కుమార్తె వర్ణిక రెండో పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం చేశారు. సామాజిక సేవలో భాగంగా బుధవారం బసవతారకం క్యాన్సర్ దవఖాన వద్ద రోగులు, వారి సహాయకులకు అన్నదానం నిర్వహించగా ప్రముఖ నటులు అనురాగ్‌శర్మ, ఆనందభారతి, రవి, విజయ్, రిత్విక్, గౌతం, రమేశ్ పాల్గొని పేదలకు పంపిణీ చేసి తమలోని దాతృత్వాన్ని చాటుకున్నారు. **- తెలుగు యూనివర్సిటీ, డిసెంబర్ 20**

జాతీయ కుస్తీ పోటీలకు రహ్మాన్ ఎంపిక

రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల్లో అండర్ – 19 విభాగంలో బంగారు పతకం సాధించి సయ్యద్ అబ్దుర్‌రహ్మాన్ జాతీయస్థాయి పోటీలకు ఎన్నిక య్యారు. సబ్జిమండీ వీరాభిమన్యు స్టేడియంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి పోటీల్లో రహ్మాన్ బంగారు పతకం సాధించాడు. తెలంగాణ రాష్ట్ర రెజ్లింగ్ అసోషియేషన్ అధ్యక్షుడు జాఫర్ పహిల్వాన్ బుధవారం రహ్మాన్‌ను అభినందించారు. కార్యక్రమంలో బాలుడి తండ్రి సయ్యద్‌యాసిన్ పాల్గొన్నారు. **- మెహిదీపట్నం డిసెంబర్ 20**

తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మాణిక్‌రావు ఠాక్రేను గాంధీభవన్‌లో బుధవారం కాంగ్రెస్ నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు మీర్జా మొహిబ్ బేగ్ మాణిక్‌రావు ఠాక్రేను కలిసి శుభాకాంక్షలు తెలిపి, పలు విషయాలపై చర్చించారు. కార్యక్రమంలో ఎంఏ బాసిత్ పాల్గొన్నారు. **- అబిడ్స్, డిసెంబర్ 20**

మహిళలకు రక్షణ అవసరం

ఆత్మరక్షణ శిబిరంలో నైపుణ్యంపై శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులు

అబిడ్స్, డిసెంబర్ 20 : మహిళలకు రక్షణ అవసరమని డైమండ్ జూబ్లీ హైస్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుజాత గడే అన్నారు. ఆగాఖాన్ ఎడ్యుకేషనల్ సొసైటీ, ప్రొస్కెట్టా సహకారంతో సీఈఓ రాబర్ట్ గోరిస్ బుధవారం మహిళల ఆత్మరక్షణ శిబిరాన్ని పాఠశాలలో నిర్వహించారు. ప్రిన్సిపాల్ సుజాత గడే మాట్లాడుతూ.. నేటి మహిళలు రంగాల్లో విజయం సాధిస్తున్నారని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులకు ఆత్మరక్షణపై నిర్వహించిన శిబిరంలో నైపుణ్యంపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

36 సార్లు దీక్ష ..అయ్యప్ప భక్తుడికి రాజదండం

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత ఉంటుందని గుడిమల్కాపూర్ మాజీ కార్పొరేటర్ బంగారి ప్రకాశ్ అన్నారు. మారుతినగర్‌కు చెందిన బొమ్మరాజ కృష్ణమూర్తి 36వ పడి (2 సార్లు 18 పడులు) పూర్తి చేసుకున్న సందర్భంగా శబరిమల ఆలయ ముఖ్య తాంత్రికులు మురళీ నంబూద్రి నుంచి సెంగోల్ (రాజదండం) కానుకగా అందుకున్నారు. ఈ నేపథ్యంలో బంగారి ప్రకాశ్ బుధవారం తన కార్యాలయంలో కృష్ణమూర్తిని సన్మానించారు. 36 సార్లు మాల ధారణ చేయడంతో గుర్తించిన శబరిమల పూజారులు కృష్ణమూర్తిని రాజదండంతో సన్మానించడం మనందరికీ గర్వకారణమన్నారు. కార్యక్రమంలో గురుస్వాములు రాజయ్య, గంగాధర్, బీఆర్ఎస్ నాయకులు నరేశ్ యాదవ్, అర్వింద్, చిన్నా, హరి, జూపల్లి భాస్కర్, రావుల మహేందర్, లడ్డూ, సత్యనారాయణ, ఆదిత్య యాదవ్, బంటి యాదవ్, శ్రీకాంత్, యాదగిరి పాల్గొన్నారు.

- కార్వాన్, డిసెంబర్ 20